# తెలంగాణ ప్రభుత్వము

## మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల శాఖ, ఖమ్మం జిల్లా

నెంబర్: A1/DCPU/CHL/2023; తేది: 12-07-2023

### ఔట్ సోర్సింగ్ పద్ధతిన నియామకపు ప్రకటన

జిల్లా సంక్షేమ అధికారి మహిళ శిశువికలాగులు మరియు వయోవృద్ధుల శాఖ ఖమ్మం జిల్లా వారు భారత ప్రభుత్వం వారు జారి చేసిన మిషన్ వాత్సల్య నియమ నిబంధనలు మరియు ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ, మహిళా,శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమం హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో చైల్డ్ హెల్ప్ లైన్ మరియు పిల్లల సహాయ కేంద్రం, రైల్వే స్టేషన్ ,ఖమ్మం నందు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు గాను క్రింద చూపబడిన పోస్టులకు సంబంధించి సూచించబడిన విద్యార్హతలు మరియు అనుభవం కలిగిన ఖమ్మం జిల్లాకు చెందిన అర్హత గల అభ్యర్థులను దరఖాస్తు చేసుకోవలసినదిగా మరియు అట్టి దరఖాస్తులను తేది:13-07-2023 నుండి తేది: 20-07-2023 సాయంత్రం 05:00 గం.ల లోపు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా,శిశు,వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఖమ్మం వారి కార్యాలయం ఐ. డి. ఓ. సి –S-31 నందు అన్ని ధృవ చిత్రాలను గజిటెడ్ ఆఫీసరుతో ధృవీకరణ చేయించి సమర్పించ వలసిందిగా కోరడమైనది. ఆలస్యముగా వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 1-7-2023 నాటికి 21 సం ll నుండి 35 సం ll ల లోపు ఉండవలెను, SC/ ST/ BC అభ్యర్థులకు అదనముగా 5 సం ll ల మినహాయింపు కలదు.

| క్ర. సం | హోదా | పోస్టుల సంఖ్య | విద్యార్హతలు | ప్రాధాన్యత | వేతనము |
|---|---|---|---|---|---|
| 1 | ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ | 01 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయమునుండి పోస్టుగ్రాడ్యుయేట్ఇన్ సోషల్ వర్క్/ సోషియాలజి / చైల్డ్ డెవలపమెంట్/హ్యూమన్ రైట్స్/ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్/ సైకాలజీ/సైకియాట్రి/లా పబ్లిక్ హెల్త్/కమ్యూనిటీ రిసోర్స్ మేనేజిమెంట్ (లేదా)<br>గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి గ్రాడ్యుయేట్ ఇన్ సోషల్ వర్క్/చైల్డ్ డెవలప్మెంట్/ హ్యూమన్ రైట్స్/ పబ్లిక్అడ్మినిస్ట్రేషన్/ సైకాలజీ/ సైకియాటి/లా/పబ్లిక్ హెల్త్/ కమ్యూనిటీ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రధానంగా మహిళా,శిశు అభివృద్ధి &సాంఘిక సంక్షేమ రంగంలోని ప్రాజెక్టు రూపకల్పన/కార్యాచరణ, నియంత్రణ మరియు పర్యవేక్షణలో రెండేళ్ళ అనుభవం ఉండవలెను. | కంప్యూటర్ ప్రావీణ్యత , అత్యవసర హెల్ప్ లైన్ లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రాధాన్యత | 28,000/- |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2 | కౌన్సెలర్ | 01 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి గ్రాడ్యుయేట్ ఇన్ సోషల్ వర్క్/సోషియాలజి / సైకాలజీ/పబ్లిక్ హెల్త్ కౌన్సిలింగ్.<br>(లేదా)<br>పి.జి. డిప్లొమా ఇన్ కౌన్సిలింగ్ అండ్ కమ్యూనికేషన్స్ అనుభవం: ప్రతానంగా మహిళా, శిశు అభివృద్ధి రంగంలో ప్రభుత్వ NHOతో కనీసం 1 సంవత్సరం పనిచేసిన అనుభవం. | కంప్యూటర్లో ప్రావీణ్యం అత్యవసరహెల్ప్ లైన్ లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రాధాన్యత | 18,536/- |
| 3 | చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్స్ | 06 | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి B.A ఇన్ సోషల్ వర్క్/ కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి కమ్యూనిటీ సోషియాలజీ/ సోషల్ సైన్స్ అనుభవంగల అభ్యనికి వెయిటేజీ. | కంప్యూటర్లో ప్రావీణ్యం అత్యవసర హెల్ప్ లైన్ లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రాధాన్యత | 19,500/- |
| 4 | కేస్ వర్కర్ | 06 | గుర్తింపు పొందిన బోర్డు/ తత్సమానమైన బోర్డు నుండి 12వ తరగతిలో ఉత్తీర్ణత, చక్కని సంబాషణా నైపుణ్యం మరియు అనుభవంగల అభ్యర్థికి వెయిటేజీ. | అత్యవసర హెల్ప్ లైన్లలో పనిచేస్తున్న సిబ్బందికిప్రాధాన్యత | 15,600/- |

ఎట్టి కారణాలు తెలియపరచకుండా ప్రకటనను సవరణ చేయుటకు/ రద్దు చేయుటకు జిల్లా కలెక్టర్, ఖమ్మం వారికి హక్కు కలదు.

12/7/2023

జిల్లా సంక్షేమ అధికారి
మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ
ఖమ్మం జిల్లా